"రావోయ్ రామనాథం రా... ఇప్పుడేనా రావడం?" అంటూ స్నేహితుణ్ణి ఎంతో ఆనందంగా ఇంట్లోకి ఆహ్వానించాడు గుర్నాథం.

"గుర్నాథం, ఫ్రిజ్‌లోంచి చల్లటి మంచినీళ్ల సీసా ఒకటి తీసి ఓ గ్లాసుడు నీళ్ళివ్వవోయ్". హాల్లోని కుర్చీలో కూర్చుని వోల్టాస్ రిఫ్రిజిరేటర్ వంక చూస్తూ అడిగాడు రామనాథం.

దాదాపు సంవత్సరం తర్వాత హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రాణమిత్రుడు రామనాథాన్ని చూసిన ఆనందం కాస్తా అతడు ఫ్రిజ్ నీళ్లిమ్మని అడిగేసరికి ఉన్నట్టుండి ఎగిరిపోయి, ఆనందం స్థానంలో కంగారు వెంటనే దూరేసేసరికి-

"ఫ్రిజ్‌లోని నీళ్లా...?" అని నోరు బారెడు పొడుగున తెరచి మరీ అడిగాడు గుర్నాథం.

"అవునోయ్! ఫ్రిజ్‌లోని నీళ్లే!" అన్నాడు రామనాథం.

"హారివెధవా! సెప్టెంబర్ నెలలో ఫ్రిజ్‌లోని నీళ్లు తాగితే జలుబు చేస్తుందని డాక్టరు గారు చెప్పార్రా. అంతేకాదు, ఈమధ్య జలుబు చేసిన వాళ్లు ఒక్కోసారి హరీమని కూడా అంటున్నారట. అందుకని ఆరోగ్యానికి మంచిదని రాగిబిందెలో నీళ్లు పోయించాను. అవో చెంబుడు తెప్పిస్తాను, తాగు."


"అల్లుడూ... రాగి బిందెలో నీళ్లు ఓ చెంబుతో పట్రా" అని కేకేశాడు గుర్నాథం.

"ఒరే గుర్నాథం, ఇంట్లో చెల్లెమ్మా వాళ్లు లేరట్రా! అల్లుడు 'గార్ని' నీళ్లు తెమ్మని కేకేశావ్?" 'గార్ని' అన్న రెండక్షరాల్ని వత్తి పలుకుతూ అన్నాడు.

"వాణ్ణి అల్లుడు 'గార్ని' అనకు, నాకు కోపమొస్తుంది. నువ్వున్నావ్ కాబట్టి 'అల్లుడూ' అనన్నా సంబోధించా. లేకపోతేనా 'ఒరే గాడిదా ఇలారా!' అనో, 'అడ్డగాడిదా' అనో, 'దున్నపోతా' అనో సంబోధించి పిలిచుండేవాణ్ణి" అని కసిగా చెప్పాడు గుర్నాథం.

# అల్లుడు గారూ... జిందాబాద్

— పల్లేటి బాలాజీ



"ఎందుకనిరా పాపం. నీ అల్లుడు చూడచక్కనైవాడు, నెమ్మదస్తుడు. పైగా బయటెక్కడికీ వెళ్లి తిరిగే అలవాటున్నవాడూ కాదని విన్నాను... మరీ..." అని ఇంకా ఏదో చెప్పబోతున్న రామనాథం మాటలకు అడ్డు తగుల్తూ-

"ఇల్లు వదలి ఎక్కడకూ వెళ్లకుండా తుమ్మబంకలా ఇంటినే అంటిపెట్టుకుని ఉన్నాడు కాబట్టే వాడంటే..." అని కసికసిగా వళ్లు వటవటా కొరికాడు గుర్నాధం.

అప్పుడే అక్కడికొచ్చిన గుర్నాధం అల్లుడు మోహన్‌రావు- "మామయ్యా! మంచినీళ్లు..." అని నీళ్లచెంబు మామయ్య చేతికిచ్చి - "రాగి బిందెలో నీళ్లు" అన్నాడు.

"వార్నీ... అదేదో కొబ్బరి నీళ్లంత గర్వంగా చెబుతున్నావు కదరా!" అనుకున్నాడు రామనాథం.

"నర్లే, నువ్వు లోపలకు తగలడి పొయ్యిలో వచ్చికట్టెలు పెట్టి నోటితో ఊది మంటెయ్. అత్తమ్మొచ్చి అన్నం వండుతుంది" అని అల్లుణ్ణి కసిరాడు గుర్నాధం.

"అలాగే మామయ్యా!" అని ఎంతో వినయంగా చెప్పి వెళ్లిపోయాడు మోహన్‌రావు.

గుర్నాధం అల్లుణ్ణి ఎందుకలా కసురుకుంటున్నాడో, వదిహేనేళ్ల క్రితమే నలక్షంగా డబుల్ సిలిండర్స్‌తో గ్యాస్ కొన్న గుర్నాధం ఇప్పుడు వచ్చికట్టెలు పెట్టి అల్లుణ్ణి పొయ్యెందుకు మంటెయ్యమంటున్నాడో... అల్లుడెందుకు మామకంత వినయంగా నమాధానం చెప్తున్నాడో ఏమీ అర్థం కాక -

అనలు మామలు ఇలా ఛీత్కారంగా కసురుకుంటుంటే నహించేటంత మంచి అల్లుళ్లు ఈ ప్రపంచంలో ఉన్నారా? తెల్లకాకిలాంటి ఈ అల్లుణ్ణి నేను నిజంగానే చూస్తున్నానా? లేక కలగంటున్నానా? అన్న అనుమానంతో తన తొడమీద గట్టిగా గిల్లుకుని "అమ్మో..." అని కుర్చీమీద ఎగిరివడ్డాడు రామనాథం.

"ఏమైందిరా? ఎందుకలా ఎగిరివడ్డావు? కొంపదీసి కుర్చీలో తేలుగిత్రా ఉండి కుట్టిందా? అనలు నా కొంపలోని కుర్చీల్లో తేలు కాదుకదా, కనీనం చీమా దోమా కూడా ఉండటానికి వీల్లేదు గా వీల్లేదు. ఉదయాన్నే నిద్ర లేచిన అల్లుడనే అడ్డగాడిదగాడు అన్ని కుర్చీలు జాగ్రత్తగా దులిపెయ్యాలి. ఈ రోజు కూడా ఆ దున్నపోతుగాడు కుర్చీలన్నీ శుభ్రంగా దులవడం నేను కళ్లారా చూశాను." అని అరిచాడు గుర్నాధం.

అంతలో ఉన్నట్టుండి తప్పెట్ల మోతలు, టపాకాయల పేలుళ్లు, జిందాబాద్‌లు అన్నీ కలగలిపి ఒకేసారి తన ఇంటి ముందునుంచి విన్పించేనరికి వరిస్థితేంటో అర్థం కాని గుర్నాధం మిత్రుడు రామనాథం మొహంలోకి అయోమయంగా చూశాడు.

అదే నమయంలో గుర్నాధం దగ్గర కొచ్చి వినయంగా వంగి నిలబడిన మోహన్‌రావు -

"మావయ్యా .. ఇంటి బయట ఆ గోలేంటి?" అని ఎంతో మర్యాదగా అడిగాడు.

"ఆ గోలేంటని అడక్కపోతే వెళ్లి చూసి తగలొడచ్చుగా.."

"అలాగే వెళ్లి చూసొస్తాను మావయ్యా.." అని గుమ్మం వైపు నడుస్తున్న మోహన్‌రావుని చూస్తూ -
"గుర్నాధం.. ఎంతో వినయనంవన్నుడైన అల్లుడు 'గార్నీ' అలా కసురుకొని చీదరించుకొని అనవ్యాంగా మాట్లాడ్డం ఏం బోగో లేదురా" అల్లుడు గార్నిలోని 'గార్నీ' అనే రెండక్షరాల్ని ఒత్తి పలుకుతూ చెప్పాడు రామనాథం.

**తెర మధ్య**

సినిమా మొదలై నటవర్గం పేర్లు వేస్తున్నారు. వక్కనున్న పాపారావడిగా ఓక ప్రేక్షకుణ్ణి జోక్ చేస్తూ -

"గురువుగారూ! తెర ముందు, తెర వెనుక అని అక్షరాలు వేస్తున్నారు కదా! మరి తెర మధ్యలోని వారెవరండీ?"

"ఈ సినిమా కొచ్చిన నీవూ, నేనూ!" అన్నాడు చిర్రెత్తుకొచ్చి ఆ ఆసామి.

**డి. పాపయ్య [అనంతపురం]**

"రామనాధం .. ఆ దున్న గాడిద వెధవని ఇంకోసారి గార్నీ గీర్నీ అన్నావంటే ప్రాణ మిత్రుడివని కూడా చూడకుండా నీ బుర్ర గిర గిరా తిరిగేటట్లుచివాట్లు పెట్టెయ్ గలను జాగ్రత్త"...

అని ఇంకా ఏదోచెప్పబోతున్న గుర్నాధం మాటల్ని నోట్లోంచి బయటకు రానివ్వకుండా.

"మోహన్‌రావ్ జిందాబాద్ .. జిందాబాద్.." అన్నకేకలు విన్పించేనరికి బిత్తర పోతూ గుమ్మం వైపు చూసి గుర్నాధానికి మూర్ఛ వచ్చినంత వనైంది. ఎలాగోలా క్రిందవడి పోకుండా తేరుకొని -

"రామనాధం .. ఒంటి నిండా పూలమాలలతో జిందాబాద్‌లు కొట్టించుకుండేది మా అడ్డగాడిదేకదూ..?" అని అనుమానంగా అడిగాడు గుర్నాధం.

కుర్చీలోంచి పైకి లేచి బాగా పరీక్షగా చూసిన రంగనాధానికి మెడవట్టకుండా పూలమాలలు వేసుకొని జిందాబాద్‌లు కొట్టించుకొనే వ్యక్తి గుర్నాధం అల్లుడే అని నిర్ణయించుకొన్న తర్వాత -

"గుర్నాధం .. పూలమాలలు వేసుకొని జిందాబాద్‌లు కొట్టించుకునే వ్యక్తి అల్లుడు గారే?" గారే అన్న చివరి రెండక్షరాల్ని వత్తి పలుకుతూనంతోషంగా చెప్పి రామనాధం వంక గుర్రుగా చూస్తూ -

"అడ్డ గాడిదని గారూ గీరూ అనొద్దని నీకెన్ని సార్లు చెప్పాను.." అని ఖయ్యిమని పైకి లేచిన గుర్నాధాన్ని -

"నువ్వేంద్రా .. అల్లుడిగారికేమన్నా బై ఎలక్షన్లో నుల్చునేందుకు అధికార పార్టీ టికెట్ వచ్చిందేమో కనుక్కొని వస్తాను." అని గబగబా గుమ్మందగ్గర కెళ్తున్న రామనాధాన్ని చూస్తూ -

"నీ అధికార పార్టీ .. నీ బై ఎలక్షను తగలడా.. " అన్నాడు గుర్నాధం గుమ్మం దగ్గరకు రామనాధం వెళ్లేరికి.

"సార్! మీరు అనుమతిస్తే మిమ్మల్ని ఇంటర్వ్యూ చెయ్యడానికిస్టార్ టీవీ వాళ్లు కూడా వచ్చి ఉన్నారు సార్.." అని అతి వినయంగా మోహన్‌రావ్‌తో ఓ వ్యక్తి చెప్తుండడం కన్పించింది. అంతే గోడకు కొట్టిన బంతిలా వెంటనే గుర్నాధం దగ్గర కెళ్లి.

"గుర్నాధం. అల్లుడి గారికి నామినేషన్ వేయక ముందే ఏదో క్యాబినెట్ మంత్రి వదవి ఇచ్చినట్టున్నారు. అందుకనే స్టార్ టీవీ వాళ్లు కూడా ఇంటర్వ్యూ కోసం వచ్చారు." అని ఎంతో నంతోషంగా చెప్పి –

ఒకే గుర్నాధం .. నిజంగా నువ్వెంతో అదృష్టవంతుడివిరా .. ఒరేయ్ ఒరేయ్ .. అమ్మమ్మ తప్పు తప్పు .. ఎంత ప్రాణమిత్రుడివైనా క్యాబినెట్ మంత్రిగారి మావగారివి కదా మర్యాదనివ్వాలి. గుర్నాధం గారూ .. మీ అల్లుడిగారితో చెప్పి నేను హైదరాబాద్‌లో పైరవీలు చేసుకునేందుకు వర్మిషన్ ఇప్పించండి సార్.." అని బ్రతిమాలాడు రంగనాధం.

"వెధవ పైరవీలు వర్మిషన్లు నాకేం అర్థం కావడం లేదు. అసలు మా అడ్డగాడిదకు పూలమాలలు వేసి జిందాబాద్ లెందుకు కొడ్తున్నారో చూద్దాం వద" అన్నీ పైకి లేచాడు గుర్నాధం. "ఇదిగో ఈయనేగారే మా మావగారు" అనిమోహన్‌రావ్ గుర్నాధాన్ని చూపించడమే తరువాయి. వీడియో కెమెరాలు స్టిల్ కెమెరాలు అన్నీగుర్నాధం వైపు తిరిగి వివిధ భంగిమల్లో చకచకా అతడ్ని కవర్ చెయ్యసాగాయి.

ఎప్పుడూ ఒక్కసారిగా అన్ని ఫ్లాష్‌లు వెలగడం చూడని గుర్నాధం.

"ఆవండెహే!" అని కెమెరాల్తో ఫొటోలు తీసేవాళ్లని అరచి-

"అనలీ దిక్కుమాలిన నందడెందుకు?" అని కోవంగా అడిగాడు.

"గుర్నాధం గారూ .. తమరి అల్లుడు గారు కొత్త వండగని పోయిన నంవత్సరం దీపావళి వండక్కి మా ఇంటికొచ్చి ఈ రోజుతో నంవత్సరం పూర్తయ్యింది. కొత్త వండక్కి అత్తారింటికొచ్చే ఎక్కువ రోజులున్న ఏకైక వ్యక్తిగా మా అల్లుడు గారి పేరు గిన్నిస్ బుక్‌లోకి ఎక్కబోతోంది. అందుకోసమని ఆయన్ని అభినందించి ఆయన గారి ఇంటర్వ్యూ తీసుకోవడానికి గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికారడ్స్ కమిటీ వారు స్టార్ టీవీ వారు, దూరదర్శన్ వారు ఆకాశవాణి వారు అన్ని వత్రికల విలేఖరులు మూకుమ్మడిగా ఈ నియోజకవర్గం ఎమ్మెల్యేనైనా నా దగ్గర కొచ్చేనరికి ఇంతగొప్ప అల్లుడుగారు నా నియోజకవర్గంలో ఉండడం నా అదృష్టంగా భావించి నా మందీ మార్బలంతో ఎంతో అట్టహానంగా వీళ్లను తీసుకొని మీ అల్లున్ని అభినందించడానికి కొచ్చాను." అని గుర్నాధన నందేహం తీర్చిన ఎమ్మెల్యే వంక అదోలా చూస్తూ -

'అయితే మా గుర్నాధం అల్లుడిగారికి క్యాబినేట్ మంత్రి వదవి లేదా?" అని తలపట్టుకొని భోరుమన్నాడు రామనాథం.

రామనాథం మాటల్లోని 'క్యాబినెట్ మంత్రి' అన్న వదం మాత్రమే విన్న ఎంఎల్ఏగారు- క్యాబినెట్ మంత్రా? నాకు క్యాబినెట్ మంత్రి వదవొచ్చిందా? అమ్మో హైదరాబాద్ వెళ్ళిపోవాలి.." అని ఏం బెంగపెట్టుకొని హడావిడిగా వరుగెత్తాడు ఎంఎల్ఏ వెనకే అతడి మందీ మార్బలం కూడా వరుగు లంఘించుకొంది.

ఒంటినిండా పూలమాలల్తో మోహన్‌రావ్. అతని కుడిప్రక్కన గుర్నాధం ఎడమప్రక్కన రామనాథం ఎదురుగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కమిటీవారు, స్టార్ టీవీవారు, దూరదర్శన్‌వారు, ఆకాశవాణివారు విలేఖర్లు మాత్రం మిగిలారు.

"సార్! మీ అల్లుడిగారి పేరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లోకి ఎక్కేందుకు మీరెలా నహకరించారో చెప్తారా?" అని ఓ విలేఖరి గుర్నాధాన్ని ప్రశ్నించాడు. ఆ ప్రశ్నతో చిర్రెత్తిపోయిన గుర్నాధం- ఆ వెధవని అల్లుడుగారు గిల్లుడుగారు అన్నారంటే నాకు పిచ్చికోవమొస్తుంది. ఈ అడ్డగాడిద నా ఇంట్లోనే నంవత్సరం రోజులూ తిష్టవేయడానికి నేనేవిధంగానూ నహకరించలేదు గాక నహకరించలేదు. పొగబెడితే కన్నంలోని వందికొక్కయినా పారిపోతుంది కదా... అలా ఇంట్లోంచి ఈ వెధవ పారిపోతాడేమో చూద్దామని ఇంట్లో ఉన్న గ్యాస్ స్టవ్ అటకమీదకెత్తేసి ప్రతిరోజూ వచ్చి కట్టెల్తో పొయ్యి

ఊది వీడ్నేమంటచెయ్యమనేవాణ్ణి పందికొక్కుకంటే పరమ నికృష్టమైన ఈ వెధవ వచ్చి కొట్టల్లోంచి విపరీతంగా పొగ వస్తున్నా ఓపిగ్గా రోజూ పొయ్యి మంటేస్తూ ఉన్నాడు. పెళ్ళయిన కొత్తల్లో ఉదయాన్నే కాఫీ లేకపోతే ప్రాణం నిలువదనేవాడు ఈ రండారాస్కెల్. ఉదయాన్నే వెధవ కాఫీ వీడిమొహాన కొట్టకపోతే ఇంట్లోంచి వెళ్ళిపోతాడేమోనని ఇంట్లో అందరి దగ్గరా కాఫీ అలవాటే మాన్పించేసరికి అందరితోపాటు కాఫీ అలవాటు తనూ మానుకున్నాడేతప్ప ఇల్లు మాత్రం వదలలేదు. 'ఎవం దగ్గరైనా తిట్టించుకోవడమంటే నాకు పరమ అసహ్యం' అని ఈ ముదాల్ ఓరోజు పెళ్ళాంతో చెప్పుకోవడం నా చెవిన పడేసరికి దేశ విదేశాల్లోని బండబూతు తిట్లన్నింటినీ ఎంతో క్షుణ్ణంగా నేర్చుకొని ఈ దున్నని తిట్టినా ఇంట్లోంచి అంగుళం కూడా కదలలేదు గాక కదలలేదు. పెళ్ళయిన కొత్తల్లో 'న్యూస్ పేపర్ చూడకుండా వళ్ళు కూడా తోమను' అన్న మాటలు గుర్తొచ్చి సలక్షణంగా ఇంటికొచ్చే న్యూస్ పేపర్ మాన్పించినా కదల్లేదు. 'ఫ్రిజ్‌లోని చల్లటి నీళ్ళు తాగుతూ ఆహారం లేకుండానైనా హాయిగా ఎన్నిరోజులైనా బ్రతికెయ్యవచ్చు' అని ఈ వెధవ హాల్లోని ఫ్రిజ్ చూసి అనడం విన్న క్షణంలోనే ఫ్రిజ్‌కున్న కరెంటు కనెక్షన్ పీకి పారేసి ఫ్రిజ్‌ని బట్టలు పెట్టుకునే బీరువాలా వాడుతున్నా ఈ వెధవ ఇల్లు వదిలి ఇంచి కూడా కదల్లేదు" అని చెప్పాడు.

'ఓహో... నేను ఫ్రిజ్‌లోంచి కాస్త చల్లటి మంచినీళ్ళ సీసా ఒకటి తీసి ఓ గ్లాసుడు నీళ్ళివ్వవేయ్‌బ అంటే సెప్టెంబరు నెలలో ఫ్రిజ్ నీళ్ళు తాగితే జలుబు చేస్తుందని బోడి సలహా ఇచ్చింది ఫ్రిజ్‌ని బీరువాలా వాడుతున్నందుకా?" అని గుర్నాధం చెవిలో నోరుపెట్టి మెల్లగా అడిగాడు రామనాథం.

"మరే... అందుకే!" అన్నట్లు రామనాథం ముఖంలోకి అదోలా చూశాడు గుర్నాధం. "సార్! మీ అల్లుడిగారి తరవున అదే మీ అల్లుడిగారి మంచితనం గుర్చిగానీ ఇంకేదన్నాగానీ చెప్తారా?" స్టార్ టీవీ తరవున అడిగాడో విలేఖరి. "ఈ అద్దగాడిదని గారూగీరూ అన్నారంటే మీ కెమెరాలు పగులగొట్టాను జాగ్రత్త" అని ఇంతెత్తు ఎగిరాడు గుర్నాధం.

మోహన్‌రావ్ మాత్రం అదేమీ తనకు పట్టనట్టు చిద్విలాసంగా చిర్నవ్వులు చిందిస్తూ కెమెరాలవైపు చూస్తుండేసరికి-

అత్తారింట్లో ఎక్కువరోజులున్న అల్లుడుగారుగా మీ పేరు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో ఎక్కబోతున్న ఈ శుభసందర్భంలో మీరేమన్నా చెప్పదలచుకున్నారా?" వినయంగా మోహన్‌రావ్‌ని అడిగాడు దూదర్శన్ విలేఖరి.

ఆ ప్రశ్నతో ఓ పాడి దగ్గు దగ్గి గొంతు సవరించుకొన్న మోహన్‌రావ్- "ఈ క్షణపు నా ఆనందం వర్ణనాతీతం... ఈ ఆనందంలో నేను మా అత్తగారింటి నుంచి..." అని ఇంకా ఏదో చెప్పబోతున్న అతడి మాటలకి అడ్డుతగుల్తూ- "వెళ్ళిపోతావట్రా...? ఈ ఆనందంలో నువ్వింటి నుంచి వెళ్ళిపోతే వీళ్ళందరికీ నేను బ్రహ్మాండమైన పార్టీ ఇస్తాన్రా" అని విలేఖర్లని, అందరినీ చూపించి మరీ ఎంతో ఆనందంగా చెప్పారు. గుర్నాధం.

"తప్పు మావయా... ఈ ఆనందంలో నేను ఇక్కడ నుంచి వెళ్ళిపోతే ఈ క్షణం నుంచే ఇంకెవడైనా అత్తగారింట్లో నాలా తిష్ట వేసి నా రికార్డు బద్దలు కొట్టేందుకు ప్రయత్నించగలడు. అందుకని నా రికార్డు నెవరూ బద్దలు కొట్టకుండా ఉండాలని నేనిక్కడే పర్మినెంట్‌గా ఉండిపోదలచుకున్నా" అని ఎంతో గర్వంగా తన నిర్ణయాన్ని చెప్పాడు మోహన్‌రావ్.

అల్లుడి నిర్ణయం విన్న గుర్నాధం-

"ఆఁ!?" అని నోరెళ్ళబెట్టాడు.

"మీ రికార్డునిక ఎవ్వరూ బద్దలు కొట్టలేరుగాక కొట్టలేరు. అందుకనే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అల్లుడుగారూ! మీకు జిందాబాద్!!" అని ముక్తకంఠంతో మోహన్ రావుకి జిందాబాద్ కొట్టేసి వెళ్ళిపోయారు అందరూ.

# ఆర్.ఎస్.ఎస్. ఒక 'విశ్వవిద్యాలయం'

శ్రీ వై. శ్రీనివాసరావుగారు 3-4-94 ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధంలో ఆర్.ఎస్.ఎస్ గురించి సుదీర్ఘమైన వ్యాసం రాశారు. సంఘ కార్యాన్ని శ్లాఘిస్తూనే కొన్ని విమర్శలు చేశారు.

1. స్త్రీలకు ఆర్.ఎస్.ఎస్.లో ప్రాధాన్యమే ఇవ్వలేదు. ఆరెస్సెస్సుకు ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదు. 3. అధిక సంఖ్యలో గల అభాగ్యుల గురించే పీడితుల గురించీ ఆరెస్సెస్ పెదవి కదల్చదేమి? 4. సంఘం కమ్యూనిజాన్ని ఎందుకంత తీవ్రంగా విమర్శిస్తుంది? వగైరా ప్రశ్నలు వారు వేశారు.

ఈ విమర్శలు రావడానికి కారణం సంఘం యొక్క స్వభావాన్ని సరిగా అర్థం చేసుకోకపోవడమే. సంఘాన్ని ఒక రాజకీయ పార్టీగా భావించుకున్నప్పుడు ఈ ప్రశ్నలు కలుగుతాయి. సంఘ కార్యపద్ధతిని అర్థం చేసుకుంటే అది రాజకీయ పార్టీ లాంటిది కాదనీ, అది ఒక 'విద్యాలయం' అనీ గ్రహించవచ్చు.

ఆరెస్సెస్ భారత జాతికి పట్టిన ఒక మౌలికమైన దోషాన్ని తొలగింపదలచింది. ఆ దోషమేమిటంటే ఎక్కడ జూచినా నీళ్ళే గాని త్రాగడానికి ఒక చుక్క గూడా లేవు - అన్నట్లు దేశంలో ఎక్కడ జూచినా జనం కనిపిస్తారు గాని దేశం కొరకు పనిచేసే వ్యక్తులు దొరకరు. తిలక్, వివేకానందులు గూడా కార్యకర్తల కొరత గురించి చాలా కలత చెందారు. దేశ శ్రేయస్సు కొరకు కర్తవ్యభావంతో పనిచేసే వ్యక్తులను నిర్మాణం చేసే బృహత్కార్యాన్ని ఆరెస్సెస్ స్వీకరించింది. ఇది ఒక Man making process. అందుచేత సంఘాన్ని విద్యాలయంతో మాత్రమేపోల్చవచ్చు.

మనుష్యులను తీర్చిదిద్దడం ఎలాగు అనేది చిక్కు ప్రశ్న. దేశభక్తి, సామాజిక దృష్టి అనేవి ఉపన్యాసాల ద్వారాను గ్రంథ రచన ద్వారాను అలవడే గుణాలు కావు. జనులలో వ్యక్తిగత శీలమూ, జాతీయ శీలమూ పూర్తిగా లోపించాయి. వాటిని నిర్మాణం చేయాలి. అందుకై అనుదిన శాఖా కార్యక్రమాలతో పాటు సంవత్సరం పొడవునా వివిధ శిక్షణ తరగతులు, సంఘ శిక్షావర్గలు నిర్వహిస్తారు. కలిసి ఆడుకోవడం, కలిసి భుజించడం, కలిసి నివసించడం ద్వారా వారిలో ఆత్మీయతను నెలకొల్పుతారు.

ఇది ఒక విద్యాలయం గనుకనే ఇచట ఏటా 'గురు దక్షిణ' సమర్పించే పద్ధతి ఉన్నది. విద్యాలయంలో వలె సమయపాలనకు, క్రమశిక్షణకు ప్రాధాన్యమిస్తారు. శారీరక, మానసిక బోధన జరుగుతుంది. బోధకులను ఎన్నుకోవడం జరగదు. ఎంపిక చేయడం జరుగుతుంది. స్త్రీలకు, పురుషులకు వేరు వేరు కళాశాలలున్నట్లే ఇక్కడ సంఘం, సమితి అని రెండు పనిచేస్తున్నాయి.

విద్యాభ్యాసం ముగిసిన పిదప ఒకడు సైంటిస్టు అవుతాడు, మరొకడు రచయిత అవుతాడు, ఇంకొకడు సినిమాయాక్టరవుతాడు. అలాగే సంఘం ద్వారా కొన్ని సంస్కారములను పొందిన పిదప ఒకరు రాజకీయాలలో పనిచేస్తాడు. మరొకడు కార్మిక రంగంలో పని చేస్తాడు. ఇంకొకడు ధార్మిక రంగంలో పని చేస్తాడు.

"సంఘం ఒక విద్యుత్ ఉత్పాదక కేంద్రం లాంటిది. సమాజంలో అన్ని రంగాలకు కావలసిన వ్యక్తులను సరఫరా చేస్తుంది" అన్నారు. శ్రీ బాలాసాహెబ్ దేవరస్.

2. కమ్యూనిస్టు పార్టీకీ, సంఘానికీ నడుమ వైషమ్యం ఎందుకున్నదని రచయిత ప్రశ్నించారు. ఈ రెండు సంస్థల మౌలిక స్వభావాలలోనే వైరుధ్యమున్నది. "Intense hatred is the basis of our success" అన్నాడు స్టాలిన్. "Intense love is the basis of our susccess" అన్నారు గురూజీ గోల్వాల్కర్. కమ్యూనిజం పెరగాలంటే వివిధ వర్గాలనడుమ తీవ్రమైన విద్వేషం పెరగాలి. సంఘం పెరగాలంటే తీవ్రమైన ఆత్మీయత స్వయం సేవకులలోను సమాజంలోను పెరగాలి. అందుచేత ఈ రెండు సంస్థల నడుమ వైరుధ్యం కానవస్తుంది.

3. "క్రైస్తవులకు, ముస్లిములకు ఇది వ్యతిరేకం అనే ముద్ర పడింది" అని రచయిత రాశారు. ఐతే పలువురి అభిప్రాయాలు ఇందుకు భిన్నంగా ఉన్నాయి.

డా. జాకిర్ హుస్సేన్ ఒక సందర్భంలో మాట్లాడుతూ "ఆరెస్సెస్ వారు ముస్లిములకు వ్యతిరేకంగా హింస, ద్వేషం రెచ్చగొడతారనే మాట పూర్తిగా అసత్యం. ముస్లిములు పరస్పర సహకార భావన, ప్రేమ, సంఘటన వంటి పాఠాలను ఆరెస్సెస్ నుండి నేర్చుకోవాలి" అన్నారు.

4. ఆరెస్సెస్ బ్రాహ్మణత్వాన్ని మరలస్థాపించడం కొరకు పనిచేస్తుంది అనేది ముఖ్యమైన విమర్శ.

నీ కులం పేరు మరొకరికి చెప్పవద్దు, మరొకరి కులం పేరు అడగవద్దు - అనే నియమం ఆరెస్సెస్సులో ఉన్నవి. కులాతీతమైన వాతావరణంలో ఉన్నవారికి బ్రాహ్మణత్వం అంటగట్టడం ఏమి మర్యాద? సంఘంలో అనేక వందల మంది ప్రచారకులు బ్రాహ్మణులు కారు - ఇప్పటి సర్సంఘచాలక్‌తో సహా.

5. "సాంఘిక ఆర్థిక సమానత్వాన్ని ఆరెస్సెస్ విశ్వసిస్తుందా అని రచయిత ప్రశ్నించారు. విశ్వసిస్తుంది. ఎందుకంటే1939లో డా. బి.ఆర్. అంబేద్కర్ పూనాలో సంఘ శిబిరంలో ప్రసంగిస్తూ "తోటి కులాన్ని గురించి ఏ మాత్రం పట్టించుకోకుండా స్వయం సేవకులు సంపూర్ణ సమానత్వం సౌభ్రాతృత్వంలతో కలిసి మెలసి ఉండడం చూచి నేను ఆశ్చర్యపోయాను" అన్నారు.

మన్నవ గిరిధరరావు